విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 02 ఆగస్టు 2025 | 8 పేజీలు

సిపిఐ తిరుపతి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సూళ్లూరుపేటలో 3,4వ తేదీలలో అంగరంగ వైభవంగా జరగనున్న 100 ఏళ్ల ఎర్ర జెండా పండుగ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత గడ్డపై వందేళ్ళ పోరాట చరిత్ర కలగిన భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు సూళ్లూరుపేట పట్టణంలో నిర్వహించబోతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి వి.మురళి తెలియజేశారు. సూళ్లూరుపేట పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి సి.సుధాకర్ రెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ ఈ దేశంలో పీడిత ప్రజల ముక్తి కోసం

2లో

ఇరకం దీవి ప్రజలకు..

ఆగస్టు 15లోగా

ఇంటి పట్టాలు

➪ ప్రత్యేక పడవ ద్వారా ఇరకం దీవికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన్ల కలెక్టర్

విశాలాంధ్ర- తడ : ఇరకం దీవిలో నివసించే ప్రజలకు తడ మండల పరిసర ప్రాంతాలలో ఆగస్టు 15 లోగా ఇంటి పట్టాలు అందజేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రత్యేక పడవ ద్వారా ఇరకం దీవిలో జరిగిన గ్రామసభకు సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ తో కలసి అక్కడి ప్రజలతో గ్రామ సభ నిర్వహించి దివి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తడ మండలంలోని పులికాట్ సరస్సులో ఉన్నటువంటి ఇరకం దీవికి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉన్నాయని టూరిజం అభివృద్ధికి ఈ ప్రాంతం అనువైనదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో నివసించే మత్స్యకారులు ఎస్సీలు ఎస్టీలు మొదలయార్ లు వ్యవసాయం వేట ద్వారా జీవనాధారం చేసుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో నివసించే పిల్లలకు స్కూళ్లు, వైద్యం చేసుకునేందుకు ఆసుపత్రి లాంటి అత్యవసర అనుకూల

2లో

ఏం మొహం పెట్టుకొని జనంలోకి వెళ్తావు జగన్

➪ ప్రజలను దోచుకునేందుకే పరిపాలన చేశావ్

➪ పరదాల జగన్ రెడ్డి మీరా ప్రజా సమస్యలపై ప్రశ్నించేది

➪ అవినీతి సొమ్ముతో బలనిరూపణ అవసరమా

➪ నీ హయాంలో ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల నుంచి మంత్రులు జైలుపాలు

➪ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డిని జనం నమ్మే పరిస్థితి లేదు

➪ మీడియా సమావేశంలో విమర్శలు గుప్పించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర - పలమనేరు : రాష్ట్రాన్ని అన్ని విధాలా సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని జనంలోకి వెళ్తావని రోడ్లు భవనాల శాఖమాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి ప్రశ్నించారు. పలమనేరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. అయితే సిగ్గు శరం లేని వైసిపి బాబు షూటీ మోసాల గ్యారెంటీ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లడం హాస్యస్పదమన్నారు. వైసిపి వారు చేసిన మోసాల వల్ల 11 సీట్లకే పరిమితమయ్యారని వై నాట్ 175 ఎక్కడికి పోయిందని ఎద్దేవా చేశారు. భారతదేశంలోనే ఎక్కడ లేనివిధంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలిపారని వివరించారు. ప్రజలను దోచుకునేందుకే జగన్ రెడ్డి పాలన చేశారని నాడు పరదాల మాటున పాలన చేసిన మీరా ప్రజా సమస్యలపై ప్రశ్నించేదని నిలదీశారు. ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు మంత్రులను జైలులకు పంపించిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని, దోపిడీదారులను, కిరాయి రౌడీలను, గంజాయి బ్యాచ్ లను పరామర్శిస్తారా అని విమర్శించారు. ఆనాడు చేసినా అరాచకాలకు పెట్టుబడిదారులు జగన్ పారిపోయేలా చేసాడని నేడు పెట్టుబడులు వరదల క్యూ కడుతున్నాయన్నారు. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని నేడు చంద్రబాబు నాయకత్వంలో దేశంలో

2లో

నాడి పట్టరూ...

నాణ్యమైన వైద్యం చేయరు

రోగులు చెప్పే నొప్పికే మందులు ➪ రోగుల పట్ల వైద్యులు అమితమైన నిర్లక్ష్యం

➪ ఆరోగ్యకేంద్రంలో బీకాంప్లెక్స్ గుళికలు కొరత

విశాలాంధ్ర - కార్వేటినగరం: వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలనే సదుఉద్దేశంతో మండల కార్యాలయం సముదాయంలో 50 పడక ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. అయితే వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సామాజిక ఆరోగ్యకేంద్రంపై నిర్లక్ష్య ధోరణితో ఉండటంతో వైద్యాధికారులు కూడా అందుకు అనుగుణంగా వ్యవ్యవహరిస్తున్నారు. డాక్టర్లే దేవుళ్లుగా భావించి వైద్య సేవల కోసం వచ్చిన రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు రోగులు ఆరోపిస్తున్నారు. డాక్టర్లు రోగులను చాలా చులకన భావంతో చూస్తూ కనీసం చేయిపట్టి రోగనిర్ధారణ చేయక, రోగులు చెప్పే వ్యాదులకే మందులు రాస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రి సమయంలో విధులు నిర్వహించే వైద్యసిబ్బంది రోగుల పట్ల అనుచిత వ్యాక్యలు చేస్తూ విరుచుకు పడుతున్నారని కొందరు అంటున్నారు. బీ కాంప్లెక్స్ మందు బిళ్లలతో పాటు పలు రకాల వ్యాక్సిన్లు అందుబాటులో లేదని, ప్రభుత్వం సరఫరా చేయడం లేదంటూ వైద్య సిబ్బంది సమాదానం చెబుతున్నట్లు సమాచారం. వైద్య సిబ్బంది నిర్లక్ష్య సామాదానికి విసిగి వేశారిన కొందరు ప్రాణాలను అరచేత పట్టుకుని పుత్తూరు, తిరుపతి

2లో

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) దున్నేవానికి భూమి చెందాలని చేసిన శ్రమ ఫలితం కార్మికులకు దక్కాలని గడచిన వందేళ్ళ కాలంగా అనేక అనేక రూపాలలో ఉద్యమాలను నిర్వహించి పోరాట జెండా సిపిఐ జెండాను మరింత ఎరుపు ఎక్కించిన ఉద్యమ ఘట్టాలను వారి నెమరేసుకున్నారు. తిరుపతి జిల్లా లో కూడా అనేక భూ పోరాటాలను నిర్వహించి భూమిలేని పేదలకు ఇల్లు లేని నిరుపేదలకు భూమిని పంచడం జరిగిందని ఆయా రంగాల కార్మికులు పడుతున్నటువంటి కష్టాలను గుర్తుగిరిగి వారి కష్టాలకు పోరాటాల ద్వారా ఉపశమనం కలిగించిందని తెలియజేశారు ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట పట్టణంలో జమీందారీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలను ఆగస్టు మూడు నాలుగు తారీకులలో అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నామని ఈ మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు మూడవ తేదీ సూళ్లూరుపేట సిపిఐ కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా బస్టాండ్ వద్దకు మహా శ్రామిక ప్రదర్శన బస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహించబో తున్నామని ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు యావన్మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలో డబ్బులు కోలాటాలు భజన బృందాలు లాంటి అనేక కళారూపాలను ప్రదర్శించనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, కత్తి రవి, జనమాల గురవయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు డి చెంచమ్మ, సిపిఐ నాయకులు శ్రీనివాసులు, టి రమణయ్య, బాలు, వెంకట కృష్ణయ్య, ఓ కుమార్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏం మొహం పెట్టుకొని జనంలోకి వెళ్తావు జగన్

(మొదటి పేజీ తరువాయి) తలెత్తుకునేలా రాజధాని నిర్మాణ పనులు సాగుతున్నాయని పోలవరాన్ని పరిగెత్తిస్తున్నామన్నారు. అవినీతి సొమ్ముతో బల నిరూపణ కోసం అమాయకుల ప్రాణాలు తీయడమేంటని ఆవేదన వ్యక్తపరిచారు. విజనరీ గల నాయకునితోనే రాష్ట్రం సర్వోత్తముముకాభివృద్ధి సాధ్యమని ఆ దిశగా కోటమి ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. ఇక ఆర్అండ్ బి కాంట్రాక్టర్లు తలెత్తుకునే తిరిగే స్థితి నుంచి ఆత్మహత్యలు చేసుకునే స్థితికి తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో రహదారులన్నీ అభివృద్ధి చేయడమే గాక పరిశ్రమల కోసం అన్నీ బాగు చేస్తున్నామని నేను నేషనల్ హైవే రోడ్లన్నీ కూడా పూర్తి చేయబోతున్నామన్నారు. కాబట్టి జగన్ రెడ్డిని జనం నమ్మే పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఇక పలమనేరు నియోజకవర్గంలో శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి అభ్యర్థన మేరకు సూచించిన రోడ్లన్నింటినీ పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి తోపాటు డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం చేయరు

(మొదటి పేజీ తరువాయి) కార్పొరేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారని అంటున్నారు.అధికారులు మారినా సంబర్లు మార్చరా..?అధికారులు మారి కొన్ని నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు డ్యాష్ బోర్డులో పాత అధికారుల ఫోన్ నంబర్లు మాత్రమే నేటికీ దర్శనమిస్తోంది. అత్యవసరానికి ఫోన్లు చేసిన మేము కార్వేటినగరం నుంచి బదిలీపై వచ్చేశామని సమాధానం వస్తున్నాయని, కనీసం బదిలీపై వెళ్లిన అధికారుల ఫోన్ నంబర్లు తొలగించి, ప్రస్తుతం విధులునిర్వహిస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు డ్యాష్ బోర్డులో పెట్టే సమయం కూడా లేదా అని వైద్య సేవల కోసం వచ్చిన వారు ప్రశ్నిస్తున్నారు. రోజువారి విధులు నిర్వహించే వైద్యుల - సెల్ నంబర్లతో పాటు, వారి పేర్లను డ్యాష్ బోర్డులో ప్రదర్శించాలంటున్నారు..

సంతూర్ రాయల్ సాండిల్ విడుదల

విశాలాంధ్ర - తిరుపతి : సంతూర్ రాయల్ సాండిల్ అనేది విప్రో వినియోగదారుల సంరక్షణ, కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్‌ఫోలియో కిందకి వస్తుంది. అది కొత్త ట్రిపుల్ సాండిల్ ప్యాక్‌ను పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజిని విస్తరించింది. సినీ నటి మీనాక్షి చౌదరి టీవీ కమర్షియల్ ద్వారా దీన్ని లాంచ్ చేశారు. ఈ కొత్త ఆఫర్ మూడు ఉత్పత్తులు అయిన సోప్, సాండిల్ వుడ్ ఫేస్ ప్యాక్, సాన్డిల్ ఫేస్ క్రీమ్‌లతో మనల్ని దగ్గరకు చేరుస్తుంది. మూడు దశల చర్మ సంరక్షణలో భాగంగా మెరుగైన పనితీరుని అందిస్తూ చర్మ సౌందర్యాన్ని పెంచుతూ నల్ల మచ్చలను తగ్గిస్తుంది. ఎంఎస్ పరిశోధన క్లినిక్ నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ప్రకారం ఒక వారం రోజుల వాడుక తరువాత మెరుగైన మురుగుదలని చూసామని రెజిమెన్ వివరించారు. టాన్ తగ్గడం మాత్రమే కాకుండా నాల్గవ వారంలో నల్ల మచ్చలు కూడా తగ్గి మంచి కాంతిని గమనించారు. ఈ ఫార్ములాని డెర్మటాలజీ ప్రకారం టెస్ట్ చేసారు. ఇది అన్ని రకాల చర్మాల వారికి సరిపోతుందని లైటెనింగ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ప్రసన్న రాయ్ అన్నారు.

ఇంటి పట్టాలు

(మొదటి పేజీ తరువాయి) పరిస్థితులు ఇక్కడ లేవని వాళ్ల అభిరుచికి అనుగుణంగా తడ మండలంలో నివసించేందుకు సుముకుత వ్యక్తం చేశారని అభిప్రాయానికి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం తడ మండల పరిసర ప్రాంతాలలో ఒక్కో కుటుంబానికి రెండున్నర సెంట్లు చొప్పున భూములు చూపడం జరిగిందని వీరందరికీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈనెల 15 లోపల పట్టాలు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ సభలో మిగిలిన ఎస్సీ ఎస్టీ కుటుంబాలు కూడా మాకు కూడా అక్కడే ఇంటి పట్టాలు అందజేస్తే బాగుంటుందని గ్రామ సభలో విన్నవించడంతో వారందరికీ కూడా తడలోని ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి నెల ఒకటవ తారీకున గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి నెల ఒకటవ తారీఖున అందజేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేస్తున్నారని ఈరోజు కూడా ఆ ఫంక్షన్ ని అత్యంత దూర ప్రాంతమైన ఈ దీవిలో స్థానిక శాసనసభ్యులు నెలవల విజయశ్రీ తో కలిసి ఒక గంటపాటు బోటులో ప్రయాణించి దీనికి చేరుకుని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ఆగస్టు 2 న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జిల్లాలో జరుపుకోనున్నామని అన్ని నియోజకవర్గాల పరిధిలో అన్ని రైతు సేవా కేంద్రాలలో శనివారం మొదటి విడత అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో పడనున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు . ఏడాదికి మొత్తం మూడు విడతలలో 20వేల రూపాయలు ప్రభుత్వం రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు.అలాగే గ్రామ సభలో ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినదని రెండు నెలలు లోపు ఇక్కడి ప్రజలకు రోడ్లు, నీటి సదుపాయం, కరెంటు వంటి మౌలిక వసతులు సమకూర్చి వారందరికీ కాలనీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అక్కడ ఉన్న ప్రజలకు ఇతర జీవనాధారాలను చూపించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇరకం దీవి నందు ఏపీ టీడీసి ద్వారా 18 ఎకరాలు గుర్తించి 18 రూములు, ప్లే ఏరియా అంతా సిద్ధం చేస్తున్నామని నేడు గౌరవ ఎమ్మెల్యే గారు,నేను ఇప్పుడే పరిశీలించి రావడం జరిగిందని ప్రస్తుతం 3 రూములు ఏర్పాటు అయ్యాయని మిగిలిన 15 రూములు కూడా వచ్చే ఫ్లెమింగో ఫెస్టివల్ నాటికి ఏర్పాటయ్యాలా చర్యలు తీసుకుంటామని అన్నారు.అలాగే గ్రామ సభలో ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినదని రెండు నెలలు లోపు ఇక్కడి ప్రజలకు రోడ్లు, నీటి సదుపాయం, కరెంటు వంటి మౌలిక వసతులు సమకూర్చి వారందరికీ కాలనీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అక్కడ ఉన్న ప్రజలకు ఇతర జీవనాధారాలను చూపించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా పులికాట్ సరస్సు ఒడ్డున బోటింగ్ ఫ్లాట్ ఫారాలను రెండు వారాలలో సాంక్షన్ చేసి ఇరకం దీవిని సందర్శించడానికి సులభతరం చేసే విధంగా స్పీడ్ బోట్లను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. దీని ద్వారా 15 నిమిషాలలో ఈ దీవిని చేరుకోవచ్చునని అన్నారు. ఇరకం దీవిలో సుమారుగా 95 ఎకరాల ల్యాండ్ టూరిజం వారికి ఇవ్వడం జరిగిందని దాన్ని కూడా అభివృద్ధి చేసి కోనసీమ జిల్లాల్లో ఉన్నటువంటి రిసార్ట్స్ లాగా ఇక్కడ కూడా యాత్రికులను ఆకట్టుకునేలా రిసార్ట్స్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. మహేంద్ర క్లబ్ రిసార్ట్స్ వారు కూడా ఇక్కడ ల్యాండ్స్ గుర్తించడం జరిగిందని వారితో పాటు చాలా మంది ఇక్కడ ల్యాండ్ తీసుకోవడానికి ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు . ఇరకం దీవిని మంచి పొటెన్షియల్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఇక్కడున్న మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తూ ఇతర రకాల జీవనోదారం చూపించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయ్ శ్రీ మాట్లాడుతూ ఈరోజు 1వ తారీకు కావడంతో ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఇరకం దేవికి విచ్చేసి ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తున్నామని, ఇరకం దీవి ప్రజలు స్కూలుకి వెళ్లాలన్న హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న బోటులో ప్రయాణించి చాలా దూరం వెళ్లాల్సి ఉంటుందని, ఇక్కడ మరిన్ని మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి వారికి పూడి కుప్పంలో గతంలో 2.5 ఎకరాల స్థలాన్ని కేటాయించగా వైసీపీ ప్రభుత్వం అడ్డు తగిలి కోర్టులో వేయడం జరిగిందని ఇవాళ కోర్టులో క్లియరెన్స్ రావడంతో వారికి పూడి కుప్పంలో 172 మందికి 2.5 సెంటు స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఇంటి స్థలాలు రావడంలో కృషిచేసిన జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్ గారికి, కలెక్టర్ గారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. ఇవాళ కలెక్టర్ గారు ఇక్కడికి రావడంతో అక్కడ ఉన్నవారికి ఇళ్ల స్థలాన్ని మాత్రమే కాకుండా ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని హౌసింగ్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇక్కడున్న ప్రజలకు మౌలిక వసతులు అయినటువంటి రోడ్లు,నీరు,కరెంటును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారని అన్నారు. ఇరకం ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ఇక్కడి నుంచి పూడికుప్పానికి వెళ్లవలసిన వారందరూ కూడా వారి జీవనాధారం సాగించడానికి వారికి అక్కడ కూడా మార్గాలు చూపుతామని అందుకు తగిన ప్రణాళికలు కూడా తయారు చేసుకున్నామని అన్నారు.త్వరలోనే వారందరికీ కూడా ఇళ్ల పట్టాలను అందించడం జరుగుతుందని. చాలామందికి పెన్షన్లు అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఎన్నో రకాలుగా మన నియోజకవర్గానికి కలెక్టర్ గారు స్పందిస్తూ మేలు చేసేలా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని వారికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఇ కిరణ్ మై,మాజీ ఎంపీ, ఎమ్మెల్యే తెదేపా ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ శరత్ బాబు, జడ్పిటిసి ఇందుమతి, జయపాలు, సెల్వం,పళని, సుధా, శ్రీనివాసులు, వేలూరు చంద్రయ్య, సుధాకర్ రెడ్డి ,భాస్కర్ ,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఉప ఎన్నికలకు ఐదు నామినేషన్లు దాఖలు

- ఎన్నికల అధికారి

విశాలాంధ్ర - చిత్తూరు: రామకుప్పం మండల పరిధిలోని మణీంద్రం ఎంపీటీసీ సెగ్మెంటు కు శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలు కాగా మెత్తగా ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్ని కల అధికారి లక్ష్మీకాంత్ తెలిపారు. గురువారం టిడిపి అభ్యర్థులు అరుణ, విశాలాక్షి మరియు వైసిపి అభ్యర్థి అర్పిత నామినేషన్లు దాఖలు చేశారని కాగా శుక్రవారం రెండు నామి నేషన్లు దాఖలు కాగా ఇప్పటివరకు ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు.

బంగారు తిరుచ్చిపై పద్మావతి దేవి విహారం

విశాలాంధ్ర -తిరుపతి కల్చరల్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శు క్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఉద్యానవనంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు తిరుచ్చి పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ హరింద్రనాథ్, ఈవివో దేవరారాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుభాష్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎవ్వరికీ నష్టం కలగకుండా

అందరికీ న్యాయం జరిగేలా చేస్తాం : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలోని గాంధీ రోడ్డులో గల హథీరాంజీ మఠంలో దుకాణాలు నిర్వహిస్తున్న ఎవ్వరికీ ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. పురాతనమైన హథీరాంజీ భవనం కూల్చడం పై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, దుకాణ దారులతో కమిషనర్ సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు. పలువురు దుకాణదారులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడైతే కూలిపోయే పరిస్థితి ఉందో అక్కడ మరమ్మతులు చేయించాలని కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ హథీరాంజీ మఠం ను ఐఐటి తిరుపతి కి చెందిన నిపుణులు పరిశీలించి రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భవనాన్ని 10 జోన్లుగా విభజించడం జరిగిందని అన్నారు. ఇందులో జోన్ 10 మరమ్మతులు చేయాలని, గాంధీ రోడ్డు వైపు, నార్త్ వెస్ట్ కార్నర్లు పడగొట్టి పునర్నిర్మాణం చేయాలని తెలిపారని అన్నారు. ఈ ప్రజాప్రతినిధులు, షాప్ యజమానులతో సమావేశం నిర్వహించామని అన్నారు. రానున్న వర్షా కాలంలో ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపడతామని అన్నారు. కూల్చివేసిన ప్రాంతంలో ఎవరి షాపులు వారికి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజాప్రతినిధులు, దుకాణదారులు అభిప్రాయాలను, ఐ ఐ టి నిపుణుల నివేదిక కలెక్టర్ ముందు ఉంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ బోర్డు చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్,డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర మఠం ఏ.డి.బాపిరెడ్డి, ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ సురేంద్ర బాబు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డీటీపీ ఖాన్, సర్వేయర్లు కోటేశ్వర రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల దరఖాస్తు స్వీకరణ

- సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాలలో వివిధ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు స్థానిక పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి చెప్పారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సత్యవేడు పాలిటెక్నికల్ కళాశాలలో ఈసీఈ 46,మెకానికల్ ఇంజనీర్ 62, సివిల్ ఇంజనీర్ 63 సీట్లు భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు పాలీసెట్ 2025 హాల్ టికెట్, ర్యాంకు కార్డు,పదవ తరగతి మార్క్ లిస్ట్,టిసి,ఎస్సీ ఎస్టీ బీసీలు కుల ధ్రువీకరణ పత్రం,నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, ఉద్యోగరీత్యా బయట ఉన్న తల్లిదండ్రుల పిల్లలు తహసిల్దార్ సర్టిఫికెట్,2025 -26 సంవత్సరానికి సంబంధించి ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు సమర్పించాలన్నారు. ఆగస్టు 4వ తేదీ లోపు కళాశాలకు ఇవన్నీ సమర్పించాల్సి ఉందన్నారు. దీంతోపాటు స్పాట్ అడ్మిషన్లు పొందేవారు ఓసి,బిసి విద్యార్థులు ట్యూషన్ ఫీజు 4700,దరఖాస్తు ఫీజు 400,రిజిస్ట్రేషన్ ఫీజు 750 రూపాయలు చెల్లించాల్సి ఉండగా,ఎస్సీ ఎస్టీ విద్యార్థులైతే ట్యూషన్ ఫీజు 4700,దరఖాస్తు ఫీజు 200, రిజిస్ట్రేషన్ ఫీజు 250 రూపాయలు చెల్లించాలని ఆమె వివరించారు. ఆగస్టు ఐదవ తేదీన ఉదయం 9 గంటల నుంచి స్పాట్ అడ్మిషన్లు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పుత్తూరు విద్యార్థులకు జిల్లా స్థాయిలో ప్రథమస్థానం

విశాలాంధ్ర - పుత్తూరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో పివికేఎన్ డిగ్రీ కళాశాలలో జరిగినటువంటి జిల్లా స్థాయి పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు విద్యార్థినులకు ప్రథమ స్థానం లభించింది. సమాచార హక్కు చట్టం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం చిత్తూరు పివికేఎన్ కళాశాలలో జరిగిన పోటీలలో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో బి బి ఏ తృతీయ సంవత్సరం చదువుతున్న పూజారి లావణ్య కు వ్యాసరచ నలో ప్రథమ స్థానం, బీకాం (సి. ఏ) తృతీయ సంవత్సరం చదువుతున్న టీ.వరలక్ష్మికి ఉపన్యాసం పోటీలో ప్రథమ స్థానం లభించింది ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాలకు, పరీక్షలకే పరిమితం కాకుండా అన్ని రకాల పోటీలలో పాల్గొన్నప్పుడే సర్వతోముఖాభివృద్ధి కలుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రథమ స్థానం పొందినటువంటి విద్యార్థులు వచ్చే వారంలో కడపలో జరిగేటటువంటి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ ఏ. దేవకి,డాక్టర్ వి. వెంకటేశన్, డాక్టర్ జి.గంగయ్య,డాక్టర్ జి. తిరుమలయ్య, శ్రీమతి కే.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్, దుకాణాల్లో చోరీలు

విశాలాంధ్ర - పుత్తూరు :పుత్తూరు పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వరుస దొంగతనాలు స్థానిక వ్యాపారులను కలచివేస్తున్నాయి. గత (గురువారం) రాత్రి గుర్తు తెలియని దొంగలు పై రేకులు తొలగించి రెండు షాపుల్లో చోరీలకు పాల్పడ్డారు. మొదట టెక్సమో డీలర్ షాప్‌లో దొంగలు లోపలికి దిగి టేబుల్ డ్రాలో ఉంచిన సుమారు రూ. 25,000 నగదు దోచుకెళ్లినట్లు యజమాని తెలిపారు. అదే విధంగా కలాం భాయ్ కూల్ డ్రింక్స్ షాప్‌లో పై రేకులు తొలగించి ప్రవేశించి రూ. 6,000 నగదు ఎత్తుకెళ్లారు. ఈ వరుస చోరీలతో వ్యాపారవేత్తలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణంలో సెంట్రల్ ప్రాంతమైన డిపో సమీపంలో ఇలా దొంగలు బీభత్సం సృష్టించడం పోలీసులకు సవాలుగా మారింది. స్థానికులు రాత్రి పహారా బలపర్చాలని, దొంగలను త్వరగా పట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

దలవాయి అగ్రహారం చెరువులో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని దలవాయి అగ్రహారం చెరువులో పడి యువకుడు జేమ్స్(33) మృతి చెందారు. ఎస్ఐ రామస్వామి కథనం మేరకు వివరాలు. సత్యవేడు పట్టణంలోని దళిత వాడలో శేఖర్ కుటుంబం నివసిస్తోంది. ఈ క్రమంలో శేఖర్ కుమారుడు జేమ్స్ తరచూ మద్యం సేవిస్తూ వచ్చారు. దీంతో పాటు మరి కొన్ని దురఅలవాట్లకు బానిస కావడంతో అనుకోకుండా దల వాయి అగ్రహారం చెరువులో మూడు రోజులు క్రితమే పడ్డారు. అయితే జేమ్స్ సవమై నీటిలో తేలియాడడం శుక్రవారం స్థానికులు గమనించారు. సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించడంతో మృతదేహాన్ని చెరువు నుంచి వెలికి తీయడంతో దళిత వాడికి చెందిన శేఖర్ కుమారుడుగా పోలీసులు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రామస్వామి చెప్పారు.

అస్సాం ముఖ్యమంత్రిని కలిసిన టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికై అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మను టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. ఈ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇస్తూ, తమ రాష్ట్ర రాజధానిలో స్వామి వారి అద్భుతమైన ఆలయం నిర్మించేం దుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాము గౌహతిలో స్వామి వారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా కోరుతున్నట్టు చైర్మన్ వెల్లడించారు. ఈ సందర్భంగా గౌహతిలో స్వామి వారి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ప్రభుత్వానికి, టీటీడీ పాలకమండలికి అస్సాం సీఎం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత కామాఖ్య అమ్మవారి ఆలయ విశిష్టతను సీఎం వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించబడే ఈ అద్భుతమైన ఆలయం ద్వారా హిందూ మత ధర్మ పరిరక్షణ, హిందూ సాంప్రదాయం మరియు హిందూ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయగలమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వామి వారి ఆలయ నిర్మాణం ద్వారా ఈశాన్య భారత ప్రజలకు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిని త్వరగా తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ జీవీఆర్ శాస్త్రి (న్యూఢిల్లీ) ప్రముఖ పాత్ర వహించారు.

ఐటా ఉమెన్స్ వన్‌ల్యాక్ సింగిల్స్ విన్నర్‌గా లక్ష్మీ సిరి దండు

విశాలాంధ్ర - గూడూరు : తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో జూలై 28 నుండి ఆగస్ట్ 1 వరకు జరిగిన ఐటా (ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్) ఉమెన్స్ వన్ ల్యాక్ టోర్నమెంట్‌లో గూడూరు పట్టణానికి చెందిన లక్ష్మీ సిరి దండు గెలుపొందారు. ఈమె క్వార్టర్ ఫైనల్స్ లో తెలంగాణకి చెందిన తానియా సా పై 6- 0, 1- 0(రిటైర్డ్) తో గెలుపొందారు. సెమీ ఫైనల్స్ లో తెలంగాణ కి చెందిన మనోజ్ఞ మదసు 6-1,2-6,4-1 (రిటైర్డ్) పై గెలుపొందింది. అదేవిధంగా ఫైనల్స్ లో తమిళనాడు కి చెందిన జోయల్ నికోల్ 6-1,6-3పై గెలుపొంది ..టోర్నమెంట్ విజేతగా నిలిచారు. ఈమె గతంలో పలు అంతర్జాతీయ , జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొని పలు పతకాలను సాధించారు

భర్త చనిపోయిన నెలలోపే వితంతువులకు పెన్షన్ల పంపిణీ ఘనత

కూటమి ప్రభుత్వానిదే..

-రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు రూరల్ మండలం నేసనూరు గ్రామపంచాయతీ సచివాలయంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ కేటగిరి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తున్న రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్, యూనిట్ ఇంఛార్జి బాలక్రిష్ణారెడ్డి,మోహన్,రమేష్,సుబ్బు,శరవణ, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలు మొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుంది

విశాలాంధ్ర - చంద్రగిరి: దురుపాలు మొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని హెచ్ ఓ డి డాక్టర్ సునీత తెలిపారు. ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ ,కమ్యూనిటీ మెడిసిన్, హెచ్ ఓ డి డాక్టర్ సునీత అధ్యక్షతన (ఆర్ హెచ్ టి సి) గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఐ.యుగంధర్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు అవగాహన సదస్సు మరియు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల వలన కలిగే లాభాలు ప్రసవం అయిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలని ముర్రుపాలు మొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని తెలిపారు. కాన్పు తర్వాత జరిగే రక్తస్రావము అదుపులో ఉంటుందని,తల్లిపాలు త్రాగించుట వలన బిడ్డకి శ్వాసకోస వ్యాధులు పేగుకు సంబంధించిన వ్యాధులు రాకుండా ఉంటాయని మరియు బిడ్డకి వ్యాధి నిరోధక శక్తి పెరిగి మరణాల రేటు తగ్గుతుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్లు అదుపులో ఉంటాయని తెలిపారు. తల్లికి రొమ్ము క్యాన్సర్లు రాకుండా ఉంటాయని బిడ్డకు పాలు ఇవ్వడం వలన వెంటవెంటనే గర్భం రాకుండా ఉంటుం దన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఆదర్శవంతంగా మంచి నడవడికతో సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా ఎదుగుతారని తెలిపారు. అపోహలు మూఢనమ్మకాలు వద్దని తల్లిపాలు త్రాగించుటవలన తల్లి అంద విహీనంగా కనబడుతుందని అలాగే ముర్రుపాలు తాగించకుండా పుట్టలో పోయాలని తల్లిపాలు తాగించుట వలన పిల్లలు మొరటుగా తయారవుతారని భావించరాదు. తల్లి బిడ్డకు ఏ పద్ధతిలో పాలు ఇవ్వాలో వివరించారు. ఎంత సమయానికి ఇవ్వాలి కవల పిల్లలయితే ఏ విధంగా పాలు పట్టించాలి అనే విషయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దయాకర్, డాక్టర్ కృష్ణకుమారి, డాక్టర్ హేమచంద్ర, డాక్టర్ శశికళ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ సౌమ్య ప్రియ, డాక్టర్ రేవతి, పిజి డాక్టర్లు మోహన్ రాహుల్, సందీప్, మేఘ మరియు థర్డ్ ఇయర్ మెడిసిన్ విద్యార్థులు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం. టాటాబాయి సూపర్వైజర్లు ప్రమీల, నారాయణరాజు, తులసీరామ్, ఏఎన్ఎంలు సుబ్బలక్ష్మి, గిరిజ, శశిరేఖ, వాసంతి నర్సింగ్ ట్యూటర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ధన, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చంద్రగిరి ఒకేషనల్ స్టూడెంట్స్ మరియు అంగన్వాడి సిబ్బంది, గర్భవతులు బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారతదేశాన్ని ఆరోగ్య సంపన్న దేశంగా మార్చాలన్నదే బాబా రాందేవ్ ఉద్దేశం

విశాలాంధ్ర – తిరుపతి : పతంజలి యోగ సమితి, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీళ్ళ గుంట వెనుక ఉన్న విద్యోదయ స్కూలు ఆవరణము నందు అసిస్టెంట్ టీచర్ యోగా ట్రైనింగ్ జులై ఆరో తేదీ నుంచి ప్రారంభమైంది. ఈ ట్రైనింగ్‌లో దాదాపు 140 మంది శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 15వ తేదీ వరకు జరుగు తుంది. ఇందులో భాగంగా పతంజలి యోగ సమితి జాతీయ కోఆర్డినేటర్ పరమార్ధ దేవ్, దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ స్వామి రిత్ దేవ్ 26,27,28 తేదీలలో ఈ కార్యక్రమానికి విచ్చేసి యోగ ప్రాధాన్యత ఆయుర్వేదము యోగ సమన్వయము అవగాహన కల్పించడమే కాకుం డా యోగ శిక్షణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అంతేకాకుండా సాంస్క్రిట్ విశ్వ విద్యాలయంలోనూ ఆయుర్వేద కాలేజీలోనూ శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజీ నందు విద్యార్థులకు మరియు రామ చంద్ర మిషన్ నందు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశాన్ని ఆరోగ్య సంపన్న దేశంగా మార్చాలన్నదే బాబా రాందేవ్ యొక్క ఉద్దేశం అని తెలియజేశారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాల నుంచి పతంజలి కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత స్వాభిమాన్ రాష్ట్ర అధ్యక్షులు జొన్నగడ్డ శ్రీనివాస్ పతంజలి యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఒంగోలు బాలు మహిళ అధ్యక్షులు మంజుశ్రీ. రాష్ట్ర ఆఫీస్ ఇంచార్జి మంగయ్య తిరుపతి జిల్లా యోగ సమితి అధ్యక్షులు కైలాసింగ్ రాజపురోహిత్ భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు ఓటేరు కృష్ణ మహిళా పతంజలి యోగ అధ్యక్షులు రాధిక ఉమా హరి తంగరాజు రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వితంతువులకు నూతనంగా మంజూరైన సామాజిక భద్రత పింఛన్లను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. పురపాలక సంఘం పరిధిలోని 27, 32వ వార్డుల్లో జరిగిన పింఛను పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వం పింఛను అందచేస్తోందని ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, రంగినేని చెంచయ్యనాయుడు, కాసరం రమేష్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి , ఆ ఆర్ముగం,దితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తలపా పరామర్శ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: తిరుపతిలోని సంకల్ప ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వ యకర్త తలపా దామోదర్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెంచురెడ్డి త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం, సురేంద్రరెడ్డి, రాహుల్, ఆంటోని, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దారు రాజశేఖను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర – సత్యవేడు: సత్యవేడు తహసిల్దార్ రాజశేఖర్ను స్థానిక కాంగ్రెస్ నేతలు సన్మానించారు. శుక్రవారం సత్యవేడు కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘునాథ్, జనరల్ సెక్రెటరీ చిన్నరాజ్, పట్టణ అధ్యక్షులు అంబేద్కర్ తదితరులు తహసిల్దారు రాజశేఖర్ను కలిశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు తహసిల్దార్ రాజశేఖర్ సాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ క్రమంలో వి.వి.పురం పంచాయతీ చమర్థకండ్రిగ గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తహసిల్దారు రాజశేఖర్ దృష్టికి తీసుకువ చ్చారు. గిరిజన కాలనీ చుట్టూ కంకర క్వారీల వల్ల వాయు కాలుష్యం బాగా పెరిగి గిరిజనులు అనారోగ్య బారిన పడడం వల్ల దీనిపై చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు.

పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర – గూడూరు : కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ప్రతినెల క్రమం తప్ప కుండా 50 మంది వృద్ధుల కు, బాలింతలకు గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ షరీనా, డాక్టర్ హెలిన్ చేతుల మీదుగా పౌష్టికా హారాన్ని పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా డాక్టర్ షరీనా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని కల్గి ఉండాలన్నారు. యువత సేవా కార్యక్ర మాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్ర మంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అత్తి మంజరి గోపాల్, జాయింట్ సెక్రెటరీ పేయ్యల రమణయ్య, సురేంద్ర బాబు, సభ్యులు కసు కుర్తి కోటేశ్వరరావు, హాస్పిటల్‌సిబ్బంది సాయి, తదితరులుపాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

చెన్నూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర – గూడూరు : చంద్ర బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెన్నూరు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. చెన్నూరు గ్రామ పరిధిలోని కొత్తపాలెంలో సామాజిక పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని పేర్కొన్నారు. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సీఎం చంద్రబాబు ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు.

చీరల అలంకారంలో ముత్యాలమ్మ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన ముత్యాలమ్మ అమ్మవారికి శుక్రవారం 108 చీరలతో ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ముందుగా అమ్మ వారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 108 చీరలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

దోమల నివారణతో డెంగ్యూ దూరం

– సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య

విశాలాంధ్ర – రేణిగుంట: దోమల నివారణతో డెంగు మలేరియా లను దూరం చేయవచ్చని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య తెలియజేశారు. శుక్రవారం కృష్ణాపురం గ్రామం నందుసీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పరిసర ప్రాంతాల్లో పేడ దిబ్బలు, మురికి నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాల్లో పరిశుభ్రత పాటిస్తూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డెంగ్యూ వ్యాధిని సమాజం నుంచి వెలగొట్టేందుకు ప్రతి ఒక్కరూ ఆ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రభలే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే దోమలు వృద్ధి చెందకుండా" ఫ్రైడే డ్రై డే"పాటించాలని సూచించారు. రాత్రిపూట దోమల నివారణకు దోమతెరలు వాడాలన్నారు. అదేవిధంగా పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, సీసాల్లో నీరు నిల్వ ఉండే దోమలకు ఆవాసాలుగా ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం హెల్త్ సూపర్వైజర్ పుష్పావతి మాట్లాడుతూ కాలనీ గుణంగా వచ్చే వ్యాధుల భార్యను పడకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించడంతోపాటు దోమలు కు ట్టకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మూర్కు నీళ్లు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, కె.కృష్ణవేణి, సూపర్వైజర్ పి. హేమలత, ఎం .ఎల్. హెచ్. పి. ఆయుష,అంగన్వాడి టీచర్లు నాగరత్నమ్మ, మునీశ్వరి, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు లక్ష్మీ ప్రసన్న, ప్రభావతి, నాగరాజమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీపీఐ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయండి

⇨ గోడపత్రిక ఆవిష్కరణలో వైఎస్ మణి

విశాలాంధ్ర – రేణిగుంట : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతవసంతాల వేడుకల్లో భాగంగా సీపీఐ తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభ ఈ నెల 3,4 తేదీలల్లో సూళ్లూరుపేటలో జరగనున్నదని సీపీఐ రేణిగుంట మండల కార్యదర్శి వై.ఎస్.మణి తెలిపారు. ఈ మేరకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ పరిపాలన సాగిస్తున్నాయని విమర్శించారు. నాటి వైసీపీ ప్రభుత్వంలో స్మార్ట్ విద్యుత్ మీటర్లు అమార్చడాన్ని ఖండించిన నాటి ప్రతిపక్ష నేటి అధికార పార్టీ నేడు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడాన్ని ఏ విదంగా అర్థం చేసుకోవాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలపట్ల అమితప్రేమ కనబర్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. ఈ మహాసభలో స్థానిక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని, సంఘటిత, అసం ఘటిత కార్మికులు, ప్రజా సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొని 3న జరిగే ప్రజా ప్రదర్శనను, బహిరంగ సభను జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. హాజరుకానున్న అగ్రనాయకత్వం మహాసభ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు జల్లి విల్సన్, కత్తి నరసింహారెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఎ.రామానాయుడు, వి.విజయలక్ష్మి తదితరులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత మురళి రేణిగుంట ఏఐటియుసి మండల కార్యదర్శి వి.కార్తీక్ , సుబ్బరాజు, చంద్రకళ ,సెల్మా రమణ, భాను,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపకులపతి ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ అస్తమయం

తెలుగు సాహిత్యానికి తీరని లోటు : ప్రముఖ కథ నవల రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి

విశాలాంధ్ర - పలమనేరు : ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, సిరికోన సాహిత్య ఎకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రఖ్యాత సాహితీ విమర్శకులూ కవి, అనువాద రంగంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారా యణ ఫ్రీమౌంట్ (అమెరికా)లో భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు పరమపదించారు. వారు తెలుగు శాసనాలపై చేసిన పరిశోధన అనితర సాధ్యమైనదిగా పేరు పొందింది. వారి వద్ద పరిశోధనలు చేసిన వారిలో డా.డి విజయభాస్కర్, లక్ష్మీపార్వతి, పాలకోడేటి సత్యనారాయణ మొదలైన లబ్ద ప్రతిష్టులు ఎందరో ఉన్నారు. ఎస్ ఎల్ భైరప్ప పర్వ నవలని, ఇందిరా గోస్వామి విషాద కామరూప నవలని తెలుగులోకి వారు అనువదించారు. ప్రతి సంవత్సరం ఎంతోమంది సాహితీవేత్తలను ప్రోత్సహిస్తూ అన్ని సాహిత్య ప్రక్రియల్లోనూ పోటీలు పెట్టి బహుమతులివ్వడమే కాకుండా ఆయా పుస్తకాలను స్వయంగా తనే ముద్రించి ఇచ్చేవారనీ అంతటి గొప్ప సాహితీవేత్తని కోల్పోవడం తెలుగు సాహిత్యానికి తీరని లోటనీ వారి ప్రియశిష్యుడు ప్రముఖ కథా నవలా రచయిత అనువా దకుడు జొన్నవిత్తుల శ్రీరామచం ద్రమూర్తి పత్రికా ప్రకటనలో తెలిపారు పలమనేరు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు ఆర్ మాధవ్, అధ్యక్షులు పలమనేరు బాలాజీ కార్యదర్శి డి కుమారస్వామిరెడ్డి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసీ నాథం నాయుడు, కార్యదర్శి పుష్ప , జన విజ్ఞాన వేదిక నాయకులు యుగంధర్, గిరిధర మూర్తి, రసజ్ఞుల సమాఖ్య అధ్యక్షులు శ్రీపురం సీతారామయ్య, రచయితలు గండికోట వారిజ,దోర్నాదుల సిద్ధార్థ, మల్లిచెట్ల దేవేంద్ర,అశోక్ ,చంద్రశేఖరయ్య మొదలైన సాహిత్యాబి. మానులు, ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణకి నివాళులర్పించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

- సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య

విశాలాంధ్ర - ఏర్పేడు: సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య తెలియజేశారు. అంజిమేడు గ్రామం నందు" ఫ్రైడేడ్రై డే"కార్యక్రమాన్ని గ్రామంలో ఇంటింటికి తిరిగి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య మాట్లాడుతూ మూడు రకాల దోమలు అనగా ఎన్నా ఫిలిప్, దోమ ద్వారా మలేరియా జ్వరం, ఏ.డీ.స్. ఈజిప్ట్, ఈజిప్ట్ దోమ ద్వారా డెంగు జ్వరం, చికెన్ గున్యా జ్వరం క్యూలెక్స్ దోమ ద్వారా బోదకాలు ,మెదడువాపు, జ్వరము వస్తాయి అని వివరించారు. దోమలు వృత్తి చెందకుండా అరికట్టాలన్నారు. మంచినీటి నిల్వలు, మురికి నీటి నిల్వలోని దోమల లార్వాను గుర్తించడం ద్వారా పై మూడు రకాల దోమలను అరికట్టవచ్చు అన్నారు. వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎన్ఎం జ్యోతిరాణి, మహిళా పోలీస్, గీత, ఆశా కార్యకర్తలునిర్మల,చంద్రమ్మగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - ఏర్పేడు: మండలంలోని బండారుపల్లి గ్రామంలో శుక్రవారం లబ్ధిదారులకు టీడీపీ అధికార ప్రతినిధి రెడ్డివారిగురవారెడ్డి ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీచేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు పింఛను పొందు తున్న భర్త మరణిస్తే ఆ పింఛను భార్యకు వచ్చే విధంగాచర్యలు తీసుకున్నా రన్నారు. దీంతో ఆ మహిళలను హర్షం వ్యక్తం చేస్తునానరన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష వరకు స్పౌజ్ పింఛన్లను అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 65లక్షల మందికి పింఛన్ల కోసం రూ.33వేల కోట్లను సంవత్సరానికి ఖర్చు చేస్తున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.వెయ్యి పెంచడానికి ఐదు సంవత్సరాలు తీసుకుంటే. చంద్రబాబునాయుడు సీఎం అయిన వెంటనే రూ.3వేలు నుంచి రూ.4వేలుకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, దామోదర్‌రెడ్డి, ధనంజయ,మురళీ, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి రూ.25 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : హైదరాబాద్ కు చెందిన పి.శ్రీకాంత్ అనే భక్తుడు శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

ప్రైవేట్ విద్యాసంస్థల మేనేజ్‌మెంట్‌కు భద్రతా చర్యలపై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల మేనేజ్‌మెంట్ ప్రతినిధు లకు "సెక్యూరిటీ మేజర్స్ పై అవగాహన కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల భద్రత, సిబ్బంది భద్రత మరియు విద్యా సంస్థల పరిసరాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా పోలీసు అధికారులు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అప్పుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షుడు డా. ఎన్. విశ్వనాథ రెడ్డి గారిని జిల్లా పోలీసు అధికారులు ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి విద్యా సంస్థలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి. పోలీసు శాఖ ఈ దిశగా ముందడుగు వేసి మాకు మార్గదర్శకంగా నిలుస్తోంది. సీసీ కెమెరాలు, బౌండరీ గోడలు, ప్రవేశ నిషేధిత ప్రాంతాల్లో అప్రమత్తత, వాహనాల రిజిస్ట్రేషన్, అనుమానితులపై పర్యవేక్షణ వంటి అంశాలను పాఠశాలలు, కళాశాలలు పాటించాలి" అని తెలిపారు. అలాగే ఆయన, "మానవ విలువలతో పాటు భద్రత కూడా విద్యా ప్రమాణాల్లో భాగమవాలి. పోలీస్ శాఖ, విద్యా సంస్థలు కలిసి పని చేస్తే పిల్లల భవిష్యత్తు మరింత సురక్షితంగా తయారవుతుంది. తరపున పోలీసు శాఖకు మా ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా లా అండ్ ఆర్డర్ అదనపు ఎస్పీ రవి మనోహరాచారి,తిరుపతి జిల్లా డీఎస్పీలు,జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులు సోమ శేఖర్ రెడ్డి, సెక్రటరీ జి.శంకర్ రెడ్డి,జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోలీసు అధికారులు వారితో చర్చలు జరిపి, భద్రతా చర్యలపై వివరించిన విధానం సానుకూల స్పందనను అందుకుంది. కార్యక్రమం ముగింపు సందర్భంగా పోలీసు శాఖ ప్రతినిధులు అందరి సహకారాన్ని అభినందించారు.

మకుటం లేని మహారాజు వర్ల రామయ్య

- రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ బి.సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - వెదురుకుప్పం: మకుటం లేని మహారాజు, టిడిపిలో రాజకీయ చతురత కలిగిన సీనియర్ నేత పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా ఎన్.బి.సుధాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా కు చెందిన రాష్ట్ర నేతలు విజయవాడలోని వర్ల రామయ్య నివాసంలో కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి,టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ మునిచంద్రా రెడ్డి, మల్లిఖార్జున గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - వెదురుకుప్పం: చిత్తూరుజిల్లా ఎస్పీ విఎన్ మణికంఠ చందోలు శుక్రవారం వెదురుకుప్పం పోలీస్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్,క్లష్టర్ ఇంచార్జి మోహన్ మురళి వేర్వేరు గా కలిసి దుశ్శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోడిరెడ్డి మోహన్ రెడ్డి, సర్పంచ్ కటారి మోహన్ రెడ్డి ,సీనియర్ నాయకులు పుల్లూరు సుధాకర్ రెడ్డి, బూత్ కన్వీనర్ మల్లికార్జున్ యాదవ్,ఏ ఎంసి రెడ్డి,చిరంజీవి,గోపి,యువ నాయకులు అరగొండ మురళీమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు మార్కెట్ యాడ్ చైర్మన్‌గా గణేశ్‌కు సన్మానం

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు మున్సిపాలిటీ 6వ వార్డు నుండి నగరి నియోజకవర్గ పుత్తూరు మండల మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మన ప్రియతమ నాయకులు గణేష్ అన్న 6వ వార్డు కార్యకర్తలు మరియు అక్కడి ప్రజానికం చేత సన్మాన కార్యక్రమం.చెయ్యడం.జరిగింది.పార్టీలో ఒక కార్యకర్తగా మొదలుపెట్టి అంచులంచులుగా ఒక్కో పదవిని స్వీకరిస్తూ శుక్రవారం సాయంత్రం మార్కెట్ యార్డు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చెయ్యడం సంతోషణీయం. ఇలా ఇంకా ఎన్నో ఎన్నెన్నో పదవులను ఆయన అధిరోహించాలి అని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి మహమ్మద్ నబీ, పుత్తూరు ముస్లిం మైనార్టీ అధ్యక్షులు డి మహమ్మద్ రఫీ గెట్ పుత్తూరు ముస్లిం మైనార్టీ యూత్ అధ్యక్షుడు బావాజీ,సాయి, హరి, దేవేంద్ర,శంసు, యాక్బల్, షాజహాన్ మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడే అన్నదాత సుఖీభవ నగదు జమ

విశాలాంధ్ర - వెదురుకుప్పం: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు లో భాగంగా అమలు చేసిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నగదును నేడు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం లో భాగంగా మొత్తము 7357 మంది లబ్ధిదారులు వున్నారు.ఇందుకోసం 3,67,85000 రూపాయిలు జమకానున్నాయి.పీఎం కిసాన్‌కు సంబంధించి 5901మంది లబ్ధిదారులు ఉన్న నేపథ్యంలో 1,18,0200 రూపాయిలు రైతుల ఖాతాల్లో జమకానున్నాయని మండల వ్యవసాయ అధికారి వనిత ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంఆర్ పల్లి నందు వితంతు కొత్త పెన్షన్ల పంపిణీ

- కొట్టే హేమంత్ రాయల్

విశాలాంధ్ర - తిరుపతి : ఎంఆర్ పల్లి 20 డివిజన్ నందు కొత్త పెన్షన్ల కార్యక్రమంలో భాగం గా టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెం ట్ అధ్యక్షులు మరియు ఎంఆర్ పల్లి కో క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు తో కలిసి పెన్షన్లు పంపిణీ కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ అయ్యంగార్ బాలా,రమేష్, నాగేంద్ర, ప్రవీణ్, గంగులయ్య,కొండారెడ్డి, రాజశేఖర్, రంగారెడ్డి మరియు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

తల్లి పాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం: సిడిపివో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తల్లి పాలతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో శాంతిదుర్గ చెప్పారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆమె టీఎంవీ కండ్రిగ సచివాలయంలో తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బిడ్డకు తల్లి పాలు కనీసం 6 నెలలు పాటు ఇవ్వాలన్నారు. తరువాత అనుబంధ పోషకాలు అందివ్వాలన్నారు. తల్లి పాలల్లో వ్యాధి నిరోధక శక్తి, బిడ్డకు కావాల్సిన పోషకాలు ఉంటాయన్నారు. తల్లి బిడ్డకు చనుబాలు ఇవ్వడం ద్వారా బ్రెస్ట్ కాన్సర్ తల్లికి రాకుండా ఉంటుందన్నారు. మొదటి మూడేళ్లలో బిడ్డ మెదడు పెరుగుదల మానసిక వికాసం చెందుతుందని సీడీపీవో శాంతిదుర్గ తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఐసీడీఎస్ ద్వారా బాలింతలు, గర్భవతులకు పౌష్టిక ఆహారం అందిస్తూ సమగ్ర శిశు సంరక్షణ చేస్తోందన్నారు.మ ఏ తల్లి బహిరంగ ప్రదేశంలో పాలు ఇవ్వకుండా బస్టాండ్, రైల్వే స్టేషన్, దేవాలయాలు ప్రభుత్వ కార్యాలయలలో బిడ్డకు చనుబాలు ఇవ్వడానికి ప్రత్యేక ఏర్పాటు గదులు కేటాయించడానికి చర్యలు చేపట్టరన్నారు. తల్లిపాలు త్రాగిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని... తద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధిద్ధామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మహిళా రైతులకు వ్యవసాయ యంత్రములపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలం బయ్యప్పగారిపల్లి పంచాయితీ నందు మహిళా రైతులకు వ్యవసాయశాఖ ద్వారం ఆధ్వర్యంలో దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ పరిరక్షణ సంస్థ అనంతపురం వారి సౌజన్యంతో ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగం పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారులి వ్యవసాయ పరికరాలను మహిళలు రోజువారి పొలం పనులలో ఎలా వినియోగించుకో వాళ మరియు యంత్రాల ఎంపిక, మరమ్మత్తులు ఉపయోగపడే విధానాలు, దేశంలో ఉత్పత్తి ఉత్పత్తి అగుచున్న వివిధ వ్యవసాయ యంత్రాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. తదుపరి మహిళలచే, మామిడిలో కొమ్ములు కతిరించే పరికరాలను వాడటం గుర్తించి, ఏవరేవోడర్ వంటిని వారి స్వహస్తాలతో ప్రయోగించేలా తోడ్పాటు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలమనేరు, గంగవరం మరియు పెద్దపంజాని వ్యవసాయాధికారులు, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్లు టకేష్ రెడ్డి ,భాస్కర్ , నాయకులు జగదీష్ నాయుడు, గిరిబాబు, మూర్తినాయుడు, గోపాల్ నాయుడు, హరిబాబు, వెంకటాద్రి, మునిరత్నం, సుబ్రమణ్యం, జగనాథం రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టిడిపి యువనేత నాగమల్లి దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి యువ నేత మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు . పట్టణంలోని 23వ వార్డు పరిధిలో మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికివెళ్లి పింఛన్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భర్త మరణిస్తే ఆ పింఛను భార్యకు వచ్చేది కాదన్నారు. అయితే సీఎం చంద్రబాబునాయుడు భర్త మరణిస్తే భార్యకు పింఛను వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి పభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వినయకుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని 1వ వార్డులో వున్న కట్టకింద రామకృష్ణాపురం, 24వ వార్డు లక్ష్మీనగర్ ప్రాంతాలలో అర్హులైన వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల లబ్ధిదారులకు పెన్షన్లు నగరి నియోజకవర్గ శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మంజూరైన డయాలసిస్ పెన్షన్ 2, స్పౌస్ వితంతువు పెన్షన్లు 129 పంపిణీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వంలోని వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు గురించి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, పురపాలక సంఘ సిబ్బంది హాజరయ్యారు.

కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. శుక్రవారం పాకాల మండలంలోని శంఖంపల్లి గ్రామపంచాయతీలో పులివర్తి నాని ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అధికారులతో కలిసి వృద్ధులు , వికలాంగులకు వారి ఇంటి వద్దకే ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నప్పటికీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రభుత్వం వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్ల డబ్బులను పెంచడం జరిగిందని అంతేకాకుండా క్రమం తప్పకుండా ప్రతినెల ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని, ఒకటో తారీఖున సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతున్నదని గుర్తు చేశారు .ప్రజల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలియజేశారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు వెళ్తానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సావిత్రి , ఎంపీడీవో శశిరేఖ, తహసిల్దార్ సంతోష్ సాయి , టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు , అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తి మృతదేహాన్ని వెంటనే అప్పగించండి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ (25)అనే దళిత యువకుడు రెండు రోజుల క్రితం నెల్లూరు జిల్లా కందుకూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతదేహాన్ని పోస్టుర్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రెండు రోజులు అవుతున్న ఇప్పటివరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించలేదని, సంబంధిత డాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని,వెంటనే ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గారు సహకరించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని బేలుపల్లి జాతీయ రహదారిపై కుటుంబ సభ్యులు మరియు దళిత సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు మృతుడు భాస్కర్ హోసూర్ నుండి గుంటూరు కు బంతిపూల లోటుతో బొలెరో వాహనంపై వెళ్తుండగా నెల్లూరు జిల్లా కందుకూరు వద్ద లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.పోస్టుమార్టం నిమిత్తం నెల్లూర్ ఆస్పత్రికి తరలించగా అక్కడున్న డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మృతదేహానికి అప్పగించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు అప్పగించాలని వారు కోరుతున్నారు . ధర్నా వల్ల సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకొని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

సమాచార హక్కు చట్టంతో ప్రజాస్వామ్యం బలోపేతం

విశాలాంధ్ర - పాకాల : సమాచార హక్కు చట్టంతో ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ మాట్లాడుతూ వ్యవస్థలో పారదర్శకత , జవాబుదారీతనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఆది శేఖర్ రెడ్డి సమాచార హక్కు చట్టం గురించి సమగ్రంగా వివరించారు విద్యార్థులకు వక్తృత్వ , వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన జాస్మిన్ అనే విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాసలామణి అధ్యాపకులు ఈశ్వర్ బాబు, చిట్టి కళావతి , రమణమ్మ , రేఖ , విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టళ్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

రెవిన్యూ అధికారికి వినతిపత్రం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తిరుపతి జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు కి వినతిపత్రాన్ని వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అందజేశారు.ఈ వినతిపత్రాన్ని జిల్లా అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి నాయకత్వంలో, విద్యార్థి విభాగానికి చెందిన నాయకులు సమర్పించారు.వారంతా మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా హాస్టళ్లలో వసతి, ఆహారం, సౌకర్యాలపై సమీక్ష చేస్తున్నామని,అందులో అనేక లోపాలు కనిపించాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు:ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నేతలు భాను ప్రకాశ్ రెడ్డి, దినేష్ రెడ్డి, చంగల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, జస్వంత్ కుమార్ రెడ్డి, మహమ్మద్ రఫీ, హరిబాబు, ముని, ప్రదీప్ కుమార్, శేషారెడ్డి, యశ్వంత్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాలు వారోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు టౌన్ రంగాపురం అంగన్వాడి కేంద్రం నందు వర్కర్ చిలకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాలు వారోత్సవం నిర్వహించి నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ తల్లిపాలు వారోత్సవాలకు ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా ముఖ్యఅతిథిగా హాజరై అక్కడ వచ్చిన గర్భవతులు బాలింతలతో మాట్లాడుతూ గర్భవతులు ప్రసవించిన గంట వ్యవధిలో బిడ్డకు మురుపాలు తాగించాలని సూచించారు. తల్లి పాలు వలన బిడ్డ ఆరోగ్యంతో పాటు చాలా లాభాలు ఉన్నాయని దానివలన బిడ్డకు సరైన పోషకాహారం అందుతుందని, రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుందని, సులువుగా జీర్ణశక్తి కలుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలకు గర్భవతులు బాలింతల కోసం పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నారని వివరించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పౌష్టికాహారాన్ని ఎప్పటికప్పుడు తీసుకొని దుర్వినియోగం చేయకుండా వినియోగం చేసుకొని తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అదేవిధంగా డబ్బా పాలతో పోలిస్తే తల్లిపాలు ఆధా అవుతుందన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలని 7వ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లి పాలు ఇవ్వాలన్నారు. 1000 రోజులు సంరక్షణ గురించి అక్కడికి వచ్చిన గర్భవతులు బాధితులకు క్లుప్తంగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిలా, అంగన్వాడి హెల్పర్ పరిమళ, ఆశా వర్కర్ లత, గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర - కార్వేటినగరం : తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని అవును అంగన్వాడి పర్యవేక్షకులు వై. రోజారమణి అన్నారు. కార్వేట నగరంలోని ముస్లిం ఏరియా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం తల్లిపాల వారోత్స వాలలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు మాట్లాడుతూ తల్లిపాల సాంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎస్.నహీదా, హేల్పర్ రజిని, కమ్యూనిటీ హెల్త్ కవిత బాలింతలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

అలరించిన కౌరవ పాండవ జననం

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని ఎన్ ఆర్ కమ్మపల్లి గ్రామంలో నిర్వహిస్తూ ఉన్న 59వ మహాభారత ఉత్సవాలలో రెండవ రోజు శుక్రవారం భాగవతారిణి జ్యోత్స్న కౌరవ పాండవ జననాన్ని చక్కగా గానం చేశారు. వేకువజామున అర్చకులు హరి ఆచారి బృందం ద్రౌపతి మాతతో పాటుగా శ్రీకృష్ణ పంచ పాండవులను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు ప్రారంభించారు. కర్నాల బావి నుంచి పవిత్ర జలాన్ని సేకరించి అభిషేకం నిర్వహించారు. ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సర్వ శాంతి హెూమం నిర్వహించారు. మధ్యాహ్నం మురళి హార్మోనియం, జ్ఞానేంద్ర రెడ్డి తబలా, సాయిరాం వయోలిన్ వాయిద్యాలు వాయిస్తుండగా భాగవతారిణి జ్యోత్స్న వీనులకు విందుగా హరికథ గానం చేశారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు పాండవ కౌరవ జననం ,విద్యాభ్యాసం పౌరాణిక సన్నివేశాలను నాటక రూపంలో ప్రదర్శించారు. చంద్రగిరి మండలం భీమవరం గ్రామానికి చెందిన ఝాన్సీ దినకర్ నాయుడు కుటుంబం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎన్ రమేష్ , ఎం రవి కమార్ గ్రామస్తులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేశారు.

ఏనుగుల పట్ల అప్రమత్తం చేస్తున్న అటవీ శాఖ అధికారులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం 81 ఉప్పరపల్లి గ్రామం నందు శుక్రవారం సాయంత్రం ఫారెస్ట్ అధికారులు పంట పొలాల్లో ఏనుగుల గుంపు వస్తున్నాయని ప్రజలను అప్రమత్తం చేయడం కోసం మైకు ద్వారా గ్రామం లో చెప్పడం జరిగింది. సాయంత్రం అయితే తమ యొక్క పొలాలల్లో పనులు ముగించుకొని ఇంటికి వెళ్లవలెనని కోరారు. ప్రజలు తమ ఇళ్లల్లో ఉండవలెనని చెప్పడం జరిగింది.

వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఎంపీడీవో టీ చంద్రమౌళి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండ లంలో ఇప్పటివరకు దాదాపుగా 90 శాతం సచివాలయ సిబ్బంది పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా శివాలయం వీధిలో సీనియర్ టిడిపి నాయకులు కే ప్రసాద్ పెన్షన్ వృద్ధులకు పంపిణీ చేశారు. కారేటగరం పంచాయతీ ఈవో నాగరికతమ్మ వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సంధాని, మైనార్టీ అధ్యక్షులు బూతు కన్వీనర్ డంక నియాజ్, ఆర్గనైజింగ్ యాకూబ్ సీనియర్ నాయకులు డంకా హామీద్ భాష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గొపిట్టిపల్లిలో పొద్దుటూరు రాజా సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు. అదేవిధంగా పెద్ద హరిజనవాడలో సోమశేఖర్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ చేశారు.

ఎన్టీఆర్ సామాజిక భద్రత కొత్త పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి రూరల్ మండలంలోని తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తుమ్మలగుంట పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి సమిష్టిగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డి నేతృత్వంలో, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు టిడిపి కార్యకర్తలు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, యోగానంద రెడ్డి, మోహన్, వినయ్, విజయ్, మహిళా పోలీస్ సిబ్బంది, ఎన్.వై.యం., మాజీ ఎంపిటీసీ ఎస్. సరస్వతి, బి. సిద్ధారెడ్డి, యన్. గురవారెడ్డి, జి. సుబ్రహ్మణ్యం, పి. జయచంద్రారెడ్డి, ఎస్. వెంకటేశ్ నాయుడు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అపోలో యూనివర్శిటీలో జోరుగా అడ్మిషన్లు

2025-26 విద్యా సంవత్సరం అడ్మిషన్లకు విశేష స్పందన

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరులోని అపోలో యూనివర్శిటీలో 2025 - 26 విద్యా సంవత్సరానికి యూనివర్శిటీ అడ్మిషన్ల ప్రక్రియ శుక్రవారం ఉదయం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న ఆడ్మీషన్ల ప్రక్రియలో మొదటి రోజే విశేష స్పందన లభించింది. పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం నూతన కోర్సులపై ఆసక్తితో అపోలో యూనివర్శిటీకి వస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా, అపోలో యూనివర్శిటీ పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నైపుణ్యాలను మెరుగుపరచే కోర్సులను అందిస్తోంది. వినూత్న శైలిలో రూపొందించిన శాస్త్రీయ, ఆరోగ్య రంగానికి తగ్గ కోర్సులు, డేటా శాస్త్రం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలలో ప్రవేశాలకు మంచి స్పందన లభించింది. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉన్నతమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, సీఎస్ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్, సీఎస్ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మషీన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి నూతనతర కోర్సులకు విద్యార్థులు అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారు. అడ్మిషన్ ప్రక్రియను అపోలో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, ఆడ్మిషన్ల లీడ్ సందీప్ సింగ్ మన్రాల్ స్వయంగా పర్యవేక్షించారు. ప్రాంగణంలో అడ్మిషన్ల కోసం వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో వారు మాట్లాడి, ఎంపిక చేసుకున్న కోర్సుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైస్‌చాన్సలర్ వినోద్ భట్ ప్రవేశం పొందిన విద్యార్థులకు అడ్మిషన్ ఉత్తర్వులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా బి.ఎస్‌సి క్లినికల్ సైకాలజీ కోర్సును ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. మానసిక ఆరోగ్యంపై శాస్త్రీయంగా అవగాహన కల్పించే ఈ కోర్సుకు సంబంధించి త్వరలో అడ్మిషన్లు ప్రారంభమవుతాయని చెప్పారు. విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా కోర్సులను ఎంచుకుని భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని సూచించారు.

అడవిలోకి చొరబడుతున్న వ్యక్తి అరెస్టు

పిడిలేని గొడ్డలి స్వాధీనం

విశాలాంధ్ర - పిచ్చాటూరు: ప్రాంతంలో నిషేధిత అడవుల్లోకి ప్రవేశిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి పిడిలేని ఇనుప గొడ్డలిని టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఏఆర్ఎస్ఐ ఎన్. ఈశ్వర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ ఎం. కస్తూరి బాయి తో కలసి గురువారం పుత్తూరు రేంజ్, పాలమంగలం అటవీ సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు. అరణ్య కండ్రిగ అటవీప్రాంతంలో కొందరు వ్యక్తులు కనిపించారు. వీరిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు అడవుల్లోకి పారిపోయారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతని వద్ద నుంచి పిడిలేని గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ వీ. శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడే అన్నదాత సుఖీభవ - మొదటి విడత

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలం వ్యవసాయ అధికారి జి. మోహన్ కుమార్ మండలంలోని రైతులను ఉద్దేశించి పి. యం కిసాన్ - 20 వ విడత నిధుల విడుదల కార్యక్రమం ఆగష్టు 2 వ తేదీ అనగా శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా చౌడేపల్లి మండలంకు సంబంధించి మొదటి విడత నిధులు 4.29 కోట్ల రూపాయలు 6129 మంది రైతు కుటుంబాలకు మన రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయల చొప్పున మరియు కేంద్ర ప్రభుత్వం 2 వేల రూపాయల చొప్పున మొత్తం ఒక రైతు కుటుంబానికి 7 వేల రూపాయలు చొప్పున విడుదల చేయడం జరుగుతుంది. ఈ లబ్ది మొత్తం ఆధార్ లింక్ అయిన రైతు బ్యాంక్ అకౌంటు కు నేరుగా జమ చేయడం జరుగుతుంది.అదే విధంగా రాష్ట్రం లోని ప్రతి రైతుసేవాకేంద్రం లోనూ రైతులకు ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని చూపించవలసిందిగా ఆదేశాలు రావడం జరిగింది.కాబట్టి ఈ కార్యక్రమానికి మండలంలో అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ది పొందుతున్న రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనవలసిందిగా కోరడమైనది.

ఎన్టీఆర్ కాలనీలో వరుస చోరీలు, కబ్జాలు

మాఫియాను తలపిస్తున్న కబ్జాదారులు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేసేయ్ ఎవరొస్తారో చూద్దామంటూ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో దుండగులు తిరుపతికి చెందిన కబ్జాకోరులు కొందరు మాఫియాను తలపిస్తున్నారని బాధిత లబ్దిదారులు వాపోతున్నారు. గత ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ ప్రభుత్వం మారాక ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీగా పేరు మార్చారు. తిరుపతికి చెందిన భాషా, నాదముని, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, వెంకటముని మరి కొందరు ముఠాగా ఏర్పాటై ఖాళీ స్థలం కనబడితే కడగాలు వేసేసి ఇదేమిటని ప్రశ్నించే లబ్దిదారులను ఇది మాదే మేము కొన్నామంటూ బెదిరిస్తున్నట్లు అసలైన లబ్ధిదారులు పోతున్నారు. ఇంటి పట్టాలు లేకున్నా పునాధులు నిర్మించడంపై ఎవరైన ఎదురుతిరిగితే వారి వద్ద నుండి లక్షల్లో వసూలు చేసిగానీ లబ్దిదారుడి ప్లాట్ ను తిరిగి ఇవ్వడం లేదని అంటున్నారు. పేదవాడు తన సొంతింటి కల నేరవేర్చుకోవడం కోసం పునారులు తీసి ఇసుక, మట్టి, కమ్మి ప్లాట్ వద్దకు చేరవేస్తే రాత్రికి రాత్రే దోచుకుపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆఖరికి ఇంటి నిర్మాణం పూర్తయి ఇంటి వద్ద ఒక్కరోజు ఎవరైనా లేకుంటే వైర్లు మొత్తం లాక్కుని వెళ్ళిపోతున్నారనీ, మోటార్లు సైతం దొంగతనం చేస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ పోలీసులు, రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయగలిగితే ఈ కబ్జాకోరుల భరతం పట్టవచ్చని అంటున్నారు. ఇప్పటికీ అనేక మంది తమ స్థలంలో ఎవరో ఇల్లు కట్టారనీ, ఇసుము, మట్టి, కమ్మి చోరీ చేశారంటూ బెంబేలెత్తుతూ బాధితులు రెవెన్యూ, హౌసింగ్, పోలీసు అధికారులకు ఫిర్యాదులు ఇస్తున్నట్లు తెలిసింది. సిబ్బంది కొరత కారణంగా పోలీసు నిఘా కొరవడటంతో పేదవాడికి కడుపుకోత మిగులుతున్నది. ఈ విషయమై ఇకనైనా కనీసం నెలకు రెండు పర్యాయాలు హౌసింగ్ కాలనీకి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం తెలుసుకుని బాధితులకు న్యాయం చేయగలిగితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరగలదని భావిస్తున్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు : మంత్రి బిసి జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డివల్లి మండల కేంద్రంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పలమనేరు నియోజకవర్గం శాసనస భ్యులు ఎన్.అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఇంటి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఇచ్చినటువంటి హామీలు అమలు చేస్తున్న పథకాల గురించి ఉన్న కరపత్రాలను పంచిపెట్టి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల గురించి వివరించడం జరిగినది. అనంతరం మండల కేంద్రంలోని కురవ వీధి లో ఏర్పాటు చేసినటు వంటి సమావేశంలో ప్రజలను ఉద్దేశించి శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ప్రసంగిస్తూ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ప్రవేశపెట్టిన టువంటి సూపర్ సిక్స్‌లో భాగంగా ఆరు కార్యక్ర మాలను పూర్తి చేయడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా ఆగస్టు 15 నాటికి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలియజే శారు. 2 వేల నుండి పెన్షన్లను నాలుగు వేలకు పెంచడం జరిగిందని, ఒకే కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని, అన్నదాత సుఖీభవ స్కీంను కూడా ప్రవేశపెట్టామని, ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు ఉన్న మన రాష్ట్రంలో కష్టనష్టాలను ఎదుర్కొని ఇటువంటి పథకాలను అమ లు చేయ డంలో చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుని ఆయన కొనియా డారు. గత ప్రభుత్వానికి ప్రజలు నమ్మి151 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుంటే అవినీతి అక్ర మాలు, రౌడీ యిజాలు, భూ కబ్జా లు, హత్యలు, దాదాగిరీలు తప్పించి చేసిం దేమీ లేదని, రాష్ట్రాన్ని ఖజానాని ఖాళీ చేసి ఆర్థికంగా దెబ్బతీ శారని,ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ప్రజల ముందుకు వస్తారని, జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక రోజైనా ప్రజల్లోకి వచ్చి మాట్లాడారా, పరదాలు వేసుకుని తిరిగాడు తప్ప ఏ రోజు కూడా ప్రజల ముందుకు రాలేదని, ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో జరిగినటువంటి ఎన్నికలలో 11 నియోజ కవర్గాలలో మాత్రం గెలిచిన టువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా కూడా కోల్పో యిందని, అయినా కానీ తమ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతు న్నారని,ఇది సమంజసం కాదని,దీనికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 6 మంది ఐఏఎస్లు ఎంతోమంది ఐపీఎస్లు ఉద్యో గాలు కోల్పోయి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, ఇటువంటి పరిస్థి తిని కల్పించిన అప్పటి ప్రభుత్వం బాబు షూరిటీ అనే పదాన్ని వక్రీకరి స్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలను ఇప్పుడిప్పుడే గాడిలో పెట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా పంచాయితీ రాజ్ వ్యవస్థ కార్యక్రమాలను పకడ్బం దీగా చేస్తున్నదని,76 కోట్లతో పరిశ్రమలు,50 వేల ఉద్యోగాలు, రాజధాని కట్టే కార్యక్రమాలలో, పోలవరం పనులలో ముందుకు దూసుకుపోతున్నామని, దీన్ని చూసి ఓర్చుకోలేనివైయస్సార్ పార్టీ ఏదేదో మాట్లాడుతున్నారని, దమ్ముంటే డిబేట్‌కు రండి అని ఆయన సవాల్ విసిరారు. ఆర్ అండ్ బీ కి సంబంధించినటువంటి రోడ్లను నిర్మించడంలో తమ ప్రభుత్వం ముందుందని, గత ప్రభుత్వంలో పక్క రాష్ట్రం వాళ్లు మన రాష్ట్రరోడ్లపై జోకులు వేసే వాళ్ళని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించాలి

- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి
- వెదురుకుప్పం, కార్వేటినగరం పోలీస్‌స్టేషన్‌లలో తనిఖీలు
- జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా,శాంతిభద్రతల కు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణం కల్పిచాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కార్వేటినగరం సర్కిల్ పరిదిలోని వెదురు కుప్పం,కార్వేటినగరం పోలీస్ స్టేషన్ లలోని రికార్డులు తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌ల పరిసర ప్రాంతాలు పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.పోలీసు స్టేషన్ ల నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసుల డైరీ, విలేజ్ రోస్టర్,తదితర క్రైమ్ రికార్డులను పరిశీలించారు.ఎన్డీపిఎల్, పిడిఎస్రైస్ వంటి అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు.మహిళా పోలీసుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మైనర్ లపై జరిగే అఘాయిత్యాలు,అనర్థాలపై ప్రజానీకానికి అవగాహన కల్పించాలన్నారు. అమ్మాయిలను మోసగించడం, వేధించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నమోదైన హత్యకేసులకు గల కారణాలపై అధ్యయనం చేసి నియంత్రణకు కృషి చేయాలన్నారు. కీలక హత్య కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తీ చేసి ఛార్జిషీట్లు గౌరవ కోర్టులకు సమర్పించా లన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నియం త్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్ పిసి, తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీ లించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేసాలి చ్చారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి,నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచి ంచారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడ వల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని అన్నారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసు కొని, వాటిని త్వరితగతిన పరిష్కరిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్వేటినగరం సిఐ హనుమంతప్ప,వెదురుకుప్పం ఎస్.ఐ.వెంకట సుబ్బయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శివం టు శివం రోడ్డుకు భూమి పూజ

రూ.19.79కోట్లుతో పనులు
రూ.9.80కోట్లుతో గిరిప్రదక్షిణ రోడ్డు రెండవ దశ పనులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వాసులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న శివం టు శివం రోడ్డు పనులకు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి భూమి పూజ చేశారు. స్వర్ణముఖినదిపై ఉన్న రామసేతు నుంచి పూతలపట్టు-నాయుడు పేట జాతీయ రహదారి కలుపుతూ 2.77కి.మీ. మేర 12మీటర్ల వెడల్పుతో ఈ రోడ్డును నిర్మించనున్నారు. రోడ్డు నిర్మాణం కోసం ఆలయ ఇంజనీ రింగ్ అధికా రులు రూ.29కోట్లు అంచనా వేయగా... గుత్తే దారు దీనిని రూ.19.79కోట్లుకు టెండర్ ద్వారా దక్కించుకున్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఒక చోట పెద్ద వంతెన నిర్మించను న్నారు. ఇక రామసేతు నుంచి నీటి పారుదల శాఖ కార్యాలయం వరకు సిమెంటు రోడ్డు... మిలిగిన చోట బీటీ రోడ్డు నిర్మిస్తారు. ఈ పనులు ఏడాది నవంబరు చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ రోడ్డు పూర్తయితే ముక్కంటి భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది. శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ సమస్య కూడా చాలా వరకు తగ్గనుంది. రూ.9.80కోట్లుతో గిరిప్రదక్షిణ రోడ్డు రెండవ దశ పనులు కైలాసగిరి ప్రదక్షిణ రోడ్డు రెండవ దశ పనులకు కూడా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి భూమి పూజ చేశారు. రెండవ దశ పనులు రూ.9.80 కోట్లు తో 6కి.మీ.మేర (ఎదురుసేవా మండపం వరకు) 6మీటర్ల వెడల్పుతో నిర్మించనున్నారు. ఇందులో 3కి.మీ. వరకు మురుగు కాలువ ఏర్పాటు చేస్తారు. మిగిలింది మామూలే. ఈ రోడ్డు మొత్తం సిమెం టుతో నిర్మిస్తారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గిరిప్ర దక్షిణ చేయడానికి ముక్కంటి భక్తులకు చాలా సులభంగా ఉంటుంది. ఈ పనులు కూడా రెండు నెలలలోపే పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళి కలు సిద్ధం చేశారు. కాగా ఈ భూమి పూజ కార్యక్ర మంలో ఈవో టి.బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి, టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యనాయుడు, విజయ కుమార్, పేట బాలాజీ రెడ్డి, కాసరం రమేష్, నాగమల్లి దుర్గాప్రసాద్, చిట్టత్తూరు బాలాజీ రెడ్డి,అనిత, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మ్యాంగో బోర్డు ఏర్పాటుకు కృషి

- చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: మామిడి రైతుల సంక్షేమం కోసం మ్యాంగో బోర్డు ఏర్పాటు విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మామిడి రైతుల కలను సాకారం చేసిన దిశ గా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసా దరావు ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ సమావే శాలకు హాజరైన ఆయన రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శాఖల వారీగా అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పేర్కొ న్నారు. సాగునీటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి నిర్దేశించిన అనేక అంశాలను ఎన్డీఏ సర్కార్ ముందు ఉంచి మంచి ఫలితాలు రాబట్టి దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లా వ్యాప్తంగా రూ. 2.05 లక్షల రైతులకు 138 కోట్ల రూపాయలు లబ్ధి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో 2.05 లక్షల రైతులు 138 కోట్ల రూపాయలు లబ్ధి పొందునున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అన్నదాత సుఖీభవ మొదటి విడత ద్వారా అర్హత కలిగిన ఒక్కొక్క రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమకానున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరిగిందని వివరిం చారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,05 లక్షల మంది రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున మొదటి విడతగా 7 వేలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

షార్ నూతన డైరెక్టర్‌గా పద్మకుమార్ బాధ్యతలు



విశాలాంధ్ర - సూళ్లూరుపేట: షార్ శ్రీహరికోట కేంద్రంకు డైరెక్టర్‌గా ఇ.ఎస్. పద్మకుమార్, భాధ్యతలు స్వీకరించారు. ఆయన మిషన్ డిజైన్ ఏవి యానిక్స్ కంట్రోల్ గైడెన్సీ రంగాలలో నిపుణు లు. ఇస్రో లో 1986 సం. ఉద్యోగంలో చేరి ఏఎస్‌ఎల్‌వి, పిఎస్ఎ ల్‌వి, జిఎస్‌ఎల్‌వి, ఎల్వి ఎం3, ఎస్ఎస్ఎల్ ప్రయోగ వాహనాలలో మాస్, చంద్రయాన్, ఆదిత్య ప్రయోగాలలో కీలక భాధ్యతలు నిర్వహించారు. ఆయన , బెంగళూరు లో "సిస్టమ్స్ సైన్స్ ఆటోమేషన్లో" మాస్టర్ డిగ్రీ చేసారు.ఎస్ ఎస్ఎల్‌వి, పిఎస్ఎల్వి, ఆర్‌ఎల్‌వి, ప్రయోగాల ఎంఆర్ఆర్ చైర్మన్‌గా వ్యవహరించారు. పద్మకుమార్‌కి రెండు సార్లు ఐఎస్ ఆర్ ఓ టీం అవార్డు , ఒకసారి ఐఎస్ఆర్ ఓ మెరిట్ అవార్డు ప్రధానం చేసారు.షార్ సీనియర్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామి వారి దర్శించుకున్న స్థానిక పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆయన జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్,ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సూపర్డెంట్ వాసు, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాళెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134